Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్


జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 232 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :232 | మంగళవారం 19 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4




## ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

- అలాస్కా భేటీపై నేతల చర్చ..!
- పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి.
- ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.
- పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు.

## వైసీపీ విష ప్రచారాన్ని

# తిప్పికొట్టండి

- నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారమే వైకాపా పని
- "రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.
- రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత అనుబంధ మీడియాలో అసత్యాలు ప్రచారం
- తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది
- వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు. "రాజధానిపై తప్పుడు ప్రచాయ్యూనరం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు - మిగతా3లో

### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## జగన్‌కు ఫోన్

- ఉపరాష్ట్రపతి ఎన్డీయే అభ్యర్థి విజయానికి సహకరించాలని విజ్ఞప్తి
- పార్టీనేతలతో చర్చించి చెబుతానన్న జగన్
- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.
- ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి భావిస్తోంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

బీజేపీ అగ్రనేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైయస్ఆర్‌సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి సోమవారం ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని వైయస్ జగన్‌ను ఆయన కోరారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్ష ఇండియా - మిగతా3లో

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- 'వ్యోమిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నాం
- ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుంది
- 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



### ఆంధ్రప్రదేశ్ లో డాటా సిటీ ఏర్పాటుకు

## సహకారం అందించండి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరించిన లోకేష్

విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యోగాల కోసం ఇతరదేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. న్యూఢిల్లీలో కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డాటా - మిగతా3లో



## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

- డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలి
- వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలి : కేంద్రానికి సుప్రీం సూచన

## విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

- విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది
- రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలు



### కొత్త వారిని ప్రోత్సహించేలా

# మద్యం పాలసీ

- సెప్టెంబర్ 2025 నుంచి 2028 వరకు అమలు
- ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్
- రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల
- సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం అమల్లోకి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

మూడేళ్ల కాలపరిమితో రాష్ట్రంలో నూతన బార్ పాలసీని అమలు చేయనున్నట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు. సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరి ఐహెచ్ సీ భవన్ లో గల ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తో కలిసి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం - మిగతా3లో

# కోస్తాలో రేపు భారీ వర్షాలు



- యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- కోస్తా తీరం వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- రేపు కోస్తాలో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకతమైన తీవ్ర అల్పపీడనం సోమవారం రాత్రి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం ఉదయానికి వాయుగుండంగా దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోస్తా తీరం వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. దీని ప్రభావంతో రేపు కోస్తాలో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. - మిగతా3లో

# అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 18 :** అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లుఎంపీడీవోలు, మెడికల్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు ఫంక్షన్ వెరిఫికేషన్ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవో లు, మెడికల్ అధికారులతో పెన్షన్ పునరుద్ధరణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ సదరన్ సర్టిఫికెట్ రాకపోవడంతో పెన్షన్ నిలిపివేయడం అందుకు గల కార ణాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులకు పెన్షన్ మరియు వికలాంగుల వెరిఫికేషన్ మరియు రీ అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. పెన్షన్ కేటగిరీ కింద రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పెన్షన్లు మరియు వికలాంగుల పెన్షన్లను వెరిఫికేషన్ మరియు అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేయడమైనదని, ఆదేశాల ప్రకారం ప్రత్యేక వైద్య బృందాలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ద్వారా సదరన్ క్యాంపు నిర్వహించి పెన్షన్ దారుల అర్హతను వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ద్వారా మండల స్థాయిలో ఎంపీడీవో ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా.వెంకట ప్రసాద్, డిసిహెచ్ ఎస్. డా. పద్మాంజలి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, అడిషనల్ పిడి డిఆర్డిఏ రవి, జిల్లా సర్వేలెన్స్ అధికారి అనిల్ కుమార్, ఆర్ బిఎస్ కె కోఆర్డినేటర్ డా.సి రవి, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## ఎమ్మెల్యే నల్లారి. కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 18:**
అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శ్రీరౌద్రాల అంకాలమ్మ ఆలయ చైర్మన్ గా కోడి రామ కృష్ణారెడ్డి,కమిటీసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు కమిటీసభ్యులు సమన్వయంతో సమిష్టిగా నిజాయితీగా పారదర్శకతతో పనిచేసి ఆలయప్రతిష్టను పెంచి, అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమం




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 18:**
శ్రీకాళహస్తి తిరుపతినగరంలో పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలరెడ్డి ఆదేశానుసారం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తలపా దామోదరం రెడ్డి.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశంలో ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి ఓట్ల చోరీ, ఈవీఎం ట్యాంపరింగ్లా వ్యవహారంలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న శైలి స్వతంత్ర భారత దేశం యొక్క విశ్వసనీయ తకు గొడ్డలి పెట్టువంటిదని. ఓటు హక్కు అనేది సామాన్యమైనవ్యక్తికి ,అదే విధంగా సంపన్నమైనటువంటి వ్యక్తికి ఒకే హక్కు ను కల్పిస్తుందని అటువంటి హక్కును ఈరోజు భారత ఎలక్షన్ కమిషన్ కాలు రాస్తుందని దీన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి నగరం నందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టి బాబు, పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ తమటం వెంకట నరసింహులు,ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మురళి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు శివశంకర్, కేకేసి జిల్లా అధ్యక్షులు బాలగురవం చిరంజీవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బాలరాజు ,కేకేసి ప్రధాన కార్యదర్శి గురవయ్య, చిరంజీవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్,తడ మండల అధ్యక్షులు భాస్కర్,తిరుపతి సిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనంజయ,తదితరులు పాల్గొన్నారు.

# మాతమ్మ గుడి స్థలం దురాక్రమనకు గురికాకుండా కాపాడండి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 18:**
అన్నమయ్యజిల్లా పీలేరు దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వభూములు దురాక్రమనకు గురికాకుండా అనుభవంలో ఉన్న దళితులకే అనుభవ పత్రం మంజూరు చేయాలని ఎమ్మార్పీ ఎస్ పీలేరు నియోజ కవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం పీలేరు తాసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు.పీలేరు పట్టణం బండ్లవంకలో వెలసిన శ్రీమాతమ్మ తల్లి ఆలయం వద్ద మా అనుభవంలో ఉన్న ప్రభుత్వ స్థలంగుడి అవసరాలు నిమిత్తం కేటాయించి అనుభవ పత్రం మంజూరు చేయాలని, తాసిల్దార్ శివకుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు బండ్ల వంక పివి రమణ, టి వెంకటరమణ, చంద్రయ్య, మురళి, శ్రీనివాసులు, చరణ్,నరసింహ,అన్నవరం, భాస్కర, కుమార్ బండ్ల వంక వార్డ్ మెంబర్ ఎస్ స్వర్ణ,నివాసులు కే నాగమునెమ్మ, భూదేవి, భారతి, దేవి, లక్ష్మీదేవి, అంజమ్మ, లలిత, రత్నమ్మ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట మండలంలో భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

## ఎన్నికల హామీల ప్రకారం గ్రామీణ పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగస్టు18 :**
శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండల పరిధిలో అధికార పార్టీకీ చెందిన భూ కబ్జాదారుల ఆగడాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అలాంటి భూకబ్జాదా రులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతూ నిరుపేదలకు తీరని అన్యా యం చేస్తున్నారని,తక్షణమే పద్మా నగర్‌లో దౌర్జన్యంగా కూల్చేసిన ఇళ్లను తిరిగి కట్టించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక మండల కార్యాలయం వద్ద కూట మి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల కార్యదర్శి వై ఎస్ మణి అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లా డుతూ రేణిగుంట మండలంలో భూ సమ స్యలు పరిష్కరించడంలో రెవెన్యూఅధికా రులు పూర్తిగా వైఫల్యం చెందారని, అవినీ తికి పాల్పడుతున్నారని తీవ్రంగా ఆరోపిం చారు.రోజురోజుకు భూమి విలువ పెరుగుతున్న కొద్దీ చోటా మోటా నాయకులు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ నిరుపేదలు కట్టుకున్న ఇళ్ళను జెసిబిలతో కూల్చడం దుర్మార్గమన్నారు. అధికారంలో రాకముందు చంద్ర బాబు నాయుడు, జగన్ ఇచ్చిన ఇంటి స్థలం నివాసానికి ఉపయోగం లేదని కూటమి ప్రభుత్వం అధికారం లేక వస్తే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తారని ప్రతి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి హామీలను అమలుచేయకుండా పేదలనిమోసం చేస్తున్నారని తీవ్రంగామండిపడ్డారు. రేణిగుంట మండల పరిధిలో ఉన్న అనేక కాలనీలలో మౌలిక సౌకర్యాలు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెవెన్యూ అధికారుల అవేవీ పట్టించుకోకుండా కేవలం ధనార్జన ధ్యేయంగా కబ్జాలకు పాల్పడుతున్న వారికి వత్తాసు పలుకుతూ పేదలను ఇబ్బంది గురి చేస్తున్నారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య రేణిగుంట మండల కార్యదర్శి వై ఎస్ మణి మాట్లాడుతూ రేణిగుంట మండలం జి పాలెం గ్రామపం చాయతీ పరిధిలో 2018లో ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొని గ్రామ పంచాయతీ ద్వారా పన్ను రసీదులు, ఎలక్ట్రికల్ మీటర్లు పొంది ఉన్న నేడు వచ్చిన తాసిల్దార్ అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై వాళ్ళ ఆదేశాల మేరకు పద్మా నగర్ లో 70 మంది పేదల ఇళ్లను కూల్చేశారని ఆవేదన చెందారు.చెరువు కలుజు కాలువ పారుతున్న పూడ్చేసి లక్ష ల రూపాయలుకు అమ్ముతుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు చూస్తూ ఊరుకుం టున్నారని ప్రశ్నించారు. పట్టాల పేరుతో లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్న భూకబ్జా దారుల ను వదిలిపెట్టి పేదల పై రెవెన్యూప్రతాపంఏంటని మండిపడ్డారు.తారకరామా నగర్‌లో అనేకమంది ఇల్లు నిర్మించుకొని ఉన్నారని వారికి వెంటనే ప్రభుత్వ హామీ మేరకు పట్టాల మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేణిగుంట మండలాన్ని ఎంతో పరిశుభ్రంగా ఉంచుతూ 30 ఏళ్లుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికు లు 120 మంది పైగా ఉన్న వారందరూ బాడుగిళ్లలో ఉన్నవారికి ఇంతవరకు ఇంటి స్థలం మంజూరు కాకపోవడం పేదల పట్ల రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలం దరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రుణం ఇప్పించే దిశగాచర్యలు చేపట్టాలన్నారు. అనంత రం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆందోళన దగ్గరకు వచ్చి ప్రజా సమస్యలతో కూడిన అర్జీ స్వీకరించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ ధర్నా కార్యక్రమంలో మండల నాయకులు కార్తీక్, సెల్వా, సుబ్బ రాజు, చంద్రకళ, భాను, రమణ, తరుణ్, అమ్ములు, శివగామి, మనీ, గంగా,కుమార్ తదితర పార్టీప్రజాలసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన చౌడేపల్లి నాయకులు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు 18:**



రాష్ట్రమాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని చౌడేపల్లి నాయకులు సోమవారం ఆయన నివాసంలో కలిశారు. వైకాపా రాష్ట్ర నాయకులు మిద్దింటి కిషోర్‌బాబు చౌడేపల్లి మండలం అధ్యక్షుడు నాగభూషణ రెడ్డిలు కలిశారు. ఆంధ్ర రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించి నందుకు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నట్లు మిద్దిన్టి కిషోర్ తెలిపారు. నియామ కానికి కృషిచేసిన ఆయనను పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించినట్లు వివరించారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మండల వైకాపా నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలిసిన వారిలో ఉన్నారు.ు

# అటహాసంగా లక్ష్మణ రాజు (పతి రాజు)

## ధర్మకర్తల మండలి సభ్యుడు కోసం దరఖాస్తు




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు18:**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తలి మండలి సభ్యుని కోసం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు చౌడేపల్లికి చెందిన మాదిరాజు లక్ష్మణ రాజు (పతిరాజు) దరఖాస్తు చేశారు పుంగనూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులతోపాటు ఆయన దరఖాస్తు చేశారు. తొలుత అమ్మవారి సన్నిధానంలో దరఖాస్తు ఫారాలు ఉంచి అనంతరం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు ఆయన దరఖాస్తు ఫారాలను అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు తాను బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుని కోసం దరఖాస్తు చేశానన్నారు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో దరఖాస్తు ఫారాలు ఇవ్వడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు వెంకటరమణ రాజు యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు బోయకొండ శివప్ప తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కార్తీక్ సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్ నాగరాజు రెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు మనోహర్ నాయకులు గందోడి ప్రవీణ్ కుమార్ పుంగనూరు నాయకులు మాధవరెడ్డి, సి వి రెడ్డి గిరి తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా రుక్మిణీ సమేత

## శ్రీ కృష్ణుల వారి కళ్యాణ మహోత్సవం

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు18:**



శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా రేణిగుంట మండలం గాజులమండ్యంలోని శ్రీకృష్ణ భజన మందిరంలో సోమవారం అంగరంగ వైభవంగా శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణుల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.శ్రీకృష్ణ భజన మందిరంలో ఆలయ నిర్వహణ కమిటీ చైర్మన్ ఇందు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత శ్రీకృష్ణుల వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో కన్నులారా తిలకించి తరించారు. లక్ష్మీనారాయణ శర్మ,సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా శాస్త్రోక్తకంగా శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత శ్రీ కృష్ణుల వారి కళ్యాణ మహోత్సవం జరిగింది.కళ్యాణ మహోత్సవానికి ఉభయదారులైన దీపక్ రెడ్డి. వేమూరు మొత్యశ్రీ,ఐశ్వర్యలు పెద్దలుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడి పనిచేస్తేనే పదవులు వస్తాయి

## రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు18:**
జనసేన పార్టీలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే పదవులు వారిని వెతుక్కుంటూ వస్తాయని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. సోమవారం చిత్తూరుజిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జనసేన జండాగర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పుంగునూరు నియోజకవర్గ జనసేన నాయకుడు కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కల్లూరు నుంచి రోడ్ షో ప్రారంభమై సోమల మండలం సూరయ్యగారిపల్లి వద్ద 100 అడుగుల జన సేన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సోమల బస్టాండు చౌడేపల్లి సర్కిల్ వద్ద జనసేనజండాలను ఆవిష్కరించారు. అనంతరం పుంగనూరులోని తూర్పు మగసాల వద్ద ఏర్పాటుచేసిన జంట ఆవిష్కరణ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు అతికారి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పుంగనూరు పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక శ్రీరస్తు కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో రాజంపేట పార్లమెంట్ పరిశీలకు అతికారి కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ కళ్యాణ్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకమైన చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యంగా పుంగనూరులో రాక్షస గతంలో జరిగిందని ప్రస్తుతం పూట ప్రాంతంలో పుంగనూరు నియోజకవర్గం జరగకుండా శాంతియుతంగా పరిపాలన జరుగుతోందన్నారు రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో జనసేన జండాగర్జన కార్యక్రమాన్ని చూస్తుంటే తాము పుంగ నూరులో ఉన్నామా తిరుపతిలో ఉన్నా మా అనిపిస్తోంది అన్నారు. జండా గర్జన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు జనసేన వీర మహిళలను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. సందర్భంగా కోలా సోమశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీలోకి వచ్చింది పవన్ కళ్యాణ్ ఆశయాలను చూసి ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతోనే వచ్చాను అన్నారు. పార్టీలో తాను పదవులు ఆశించడం లేదని కార్యకర్తగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క జన సైనికుడు వీర మహిళ పవన్ కళ్యాణ్ ఆశయాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం పని చేయా లన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టిన నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ పగడాల రమణ రాయల్ కుమార్ నాగభూషణ్ మండల అధ్యక్షులు అందరూ ఎంతగానో కృషి చేశారు. వారం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం లో అలాగే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషిని కొనియాడారు ముఖ్యంగా జనసేన పార్టీలో పదవులపై దృష్టి పెట్ట కుండా పార్టీ అభివృద్ధి కష్టపడుతున్న వారిని అధిష్టానమే గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పార్టీ లో పదవులు ఆశించి రావద్దని పార్టీ అభి వృద్ధికి ప్రజల సంక్షేమం కోసమే పార్టీలకు రావాలని హితవు పలికారు ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన పోలీస్ అధికారి గోపాల్ రాజును

# ఘనంగా సన్మానించిన న్యాయవాదులు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్18:**



శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా కోర్ట్ లైజనింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తు న్న గోపాల్‌రాజుకు పోలీస్ శాఖ ఏఎస్ఐగా పదోన్నతిని పొందారు.ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ప్రముఖ సీనియర్ న్యాయవాది కుంట్రపాకు సురేంద్రబాబు ముదిరాజ్, న్యాయవాదులు పి,వెంకటాద్రి, కెవి రమణయ్య, భీమేశ్వరి, జనార్ధన్, కాకి చిన్న అంకయ్య, షణ్ముగం తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# కార్యకర్తలకు లోకేశ్ కిక్..


**కాకినాడ :** తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించే వారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు. 1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుండేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదుఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల



మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది. అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్న ప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# అమరావతి నిర్మాణంలో మరో దేశం

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది. ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నాం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నాం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా



అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నాం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్ లో డాటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని చెప్పారు, దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలి, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఎపిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో జాతీయ, అంతర్జాతీయస్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఇటువంటి కార్యక్రమాలకు నిరంతరం సహకారం అందించండి. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతోపాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధి కి సింగపూర్ ప్రభుత్వం తో జరిగిన చర్చల గురించి లోకేష్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేష్ జైశంకర్ ను కోరారు.

ఎపికి చెందిన సుమారు 35లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8లక్షలు, ఐరోపా దేశాల్లో 4లక్షలమంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యుఎస్ లో అక్కడ ప్రజల తలసరి ఆదాయం %వి%70,000 డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం %వి%1,26,000 డాలర్లుగా ఉంది. ఐరోపాదేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ (%వీపీూా%) భాగస్వామ్యాలను ఏర్పాటుచేయడంలో కేంద్రచర్యలు అభినందనీయం. ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను



తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఆంధ్రప్రదేశ్ పూర్తి మద్దతునిస్తింది. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలుచేయడంలో ఎపి ముందంజలో ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఎపి ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోంది. ఇందులో రష్యా, ఆస్టేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నాం. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ (%వీపీూా%) ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టిసారించాం. ప్రపంచ దయాస్పోరా వేదికగా ఐటి, సాంకేతిక ఆవిష్కరణలు, ఉన్నత విద్య రంగంలో పెట్టుబడులు, నాలెడ్జి ట్రాన్స్ఫర్ కోసం ఎపి ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు డాటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## కొత్త వారిని ప్రోత్సహించేలా మద్యం పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి వస్తుందన్నారు. 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు ఈ విధానం వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో అమలులో ఉంటుందన్నారు. గతంలో వేలం వేయడం ద్వారా బార్లను కేటాయించగా, ఇప్పుడు లాటరీ పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. దీనికోసం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రస్తుత పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు మాత్రమే బార్లు తెరిచి ఉండేవన్నారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున బార్ల లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం లైసెన్స్ ఫీజు అన్ని కేటగిరీలకు పెరుగుతుందన్నారు. గీత కార్మికుల కులాల కోసం 10 శాతం బార్లను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసిందన్నారు. వీటికి సాధారణ బార్ ల లైసెన్సు రుసుముల్లో 50 శాతం తక్కువగా రుసుముగా ఉండనుందన్నారు. అన్ని బార్లను లాటరీ పద్దతిన జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందన్నారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాల్సి ఉండేదన్నారు. ఈ సారి ఈ నిబంధనను సడలించడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్నిప్రభుత్వం కల్పించింది కాని కొన్ని సందర్భాల్లో ఇంకో 15 రోజుల్లోగా రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం ఫీజు పెంచుతామన్నారు. గతంలో ఒకేసారి ఆగస్ట్ లోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదన్నారు. ఈసారి 6 సార్లుగా చెల్లింపులు చేయవచ్చన్నారు. ఇవాల్టి నుంచి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28 న లాటరీ తీసి బార్లు కేటాయిస్తామన్నారు. ధరఖాస్తుదారులు అప్లికేషన్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ మోడ్ లోనూ ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంతో పారదర్శకంగా బార్ పాలసీ తీసుకురావడం జరుగుతుందన్నారు. కొత్త వారు ఈ బిజినెస్ లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామన్నారు. గతంలో బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవన్నారు. ఈసారి ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు బార్లకు అనుమతి ఉంటుందన్నారు. అన్ని కేటగిరీలో అప్లికేషన్ ఫీజు 5 లక్షలు గా నిర్ణయించామన్నారు. గతంలో కేటగిరీల బట్టి 7.5 లక్షలు, 10 లక్షల వరకు బార్ల అప్లికేషన్ ఫీజు ఉండేదన్నారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని, వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయన్నారు. ఎయిర్ పోర్ట్స్ లో బార్ల లైసెన్స్ కు ప్రభుత్వం నుంచి త్వరలో గైడ్ లైన్స్ రావాల్సి ఉందన్నారు.

## కోస్తాలో రేపు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

భారీవర్షాలు, బలమైన గాలుల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు,గోడలు వద్ద ఉండరాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల్లో, మన రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి, కష్ణా, తుంగభద్ర నదుల వరద ప్రవాహం హెచ్చరిక స్థాయికు చేరనప్పటికీ వివిధ ప్రాజెక్టులలోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు/లంక గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. గోదావరి నదికి వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతుందని సోమవారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 37.7 అడుగులు అందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో 4.35 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద కష్ణానది వరద సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి ఇన్, ఔట్ ఫ్లో 2.53 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో 73మిమీ, మన్యం జిల్లా గుళ్లసీతారామపురంలో 66మిమీ, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో 60.2మిమీ, అల్లూరి జిల్లా కొత్తూరులో 59.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

## తప్పుడు ప్రచారాలను ఖండించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఓ సారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలి. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటాం. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టుకుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలి” అని చంద్రబాబు అన్నారు.

## జగన్‌కు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్

-మొదటిపేజీ తరువాయి

కూటమి భావిస్తోంది. ఇవాళో, రేపో అధికారికంగా అభ్యర్థి పేరును ప్రకటించాలనుకుంటోంది. ఈ క్రమంలో.. పోటీ లేకుండా చూడాలని ఎన్డీయే కూటమి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. రాజ్‌నాథ్ సింగ్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు ఫోన్ చేసి మాట్లాడారు. అయితే వాళ్ల నుంచి సానుకూల స్పందన లభించనట్లు సమాచారం. ఈ క్రమంలో వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌కు ఫోన్ చేసి రాజ్‌నాథ్ మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతామని వైయస్ జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

## స్త్రీ శక్తి పథకం..

## 2.62 కోట్ల మంది మహిళలకు ఇచ్చిన కానుక

**అమరావతి :** స్త్రీ శక్తి పథకం ౹ రాష్ట్రంలోని 2.62 కోట్లు మంది మహిళలలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన కానుక అని రాష్ట్ర మహిళా అభివృద్ధి %-% శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62 కోట్ల మహిళల గౌరవార్థం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు. ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతున్నదని, రోజుకి దాదాపు 25 లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్.టి.సి. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆమె తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి అభ్యున్నతిని, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరియు వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ‘స్త్రీ శక్తి’ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం జరుగుచున్నదన్నారు. అ౹ ఖఖీఇ కి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74 శాతం అంటే 8,458 బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలలు, ట్రాన్స్జండర్లు, బాలికలు రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని, గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. రోజు వారీగా పనిచేసుకునే మహిళలకు, చిన్నపాటి మహిళా ఉద్యోగస్థులకు, విద్యార్థినులకు, చిరువ్యాపారులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చుల భారం తగ్గిపోయిందన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.2000 నుంచి రూ.3000 వరకు ఆదా అవుతుందన్నారు.

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## పిజిఆర్ఎస్‌కు 324 వినతలు ..కలెక్టర్ సుమిత్ కుమార్







**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు18:** ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్ర మానికి వచ్చిన వినుతలపరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను 324 జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడే ల్‌తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారు లు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. మొత్తం : 324 అర్జీలు ఇందు లో **శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవిన్యూ, సర్వే శాఖకు సంబంధించి 223,పోలీస్ శాఖ 13,పంచాయతీరాజ్ 2,విద్యా శాఖ5, వ్యవసాయ శాఖ5,పౌరసరఫరాల శాఖ 4, డిఆర్ డి ఏ 25,డ్వామా 2,వయో వృద్ధుల సంక్షేమశాఖ 14,ఉపాధి కల్పనా శాఖ 4,హార్టికల్చర్ 1,సర్వశిక్ష అభియాన్ 12, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ 2,దేవాదాయశాఖ 3, పశుసంవర్ధక శాఖ 4, రోడ్లు మరియు భవనాల శాఖ1, ఏపీ ఎస్ఆర్టీసీ 1,ఎంపీడీవో బంగారు పాల్యం 1, ఎంపీడీవో యాదమరి 1,గృహనిర్మాణ శాఖ 1,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయిం ట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్లకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబం దించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీపీవో చేతులమీదుగా స్వచ్ఛరథం కార్యక్రమం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు18:** భారతీయ సాంప్రదాయం తెలుగు వారి రక్తంలోనే ఉంది, వస్తుమార్పిడి అనేది నేటికి ఆనవా యితీగా వస్తూనే ఉందనీ దీన్నితిరిగి తీసుకువెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్వచ్ఛ రథాన్నిప్రయోగాత్మకంగా తిరుపతి జిల్లా కరకంబాడి పంచాయతీలో ప్రారం భించినట్లు జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి అన్నారు. సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలో స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. తారక రామానగర్ కాలనీ వాసుల నుంచి పొడి చెత్త సేకరించి దానికి విలువైన నిత్య వసర సరుకులను పంపిణీ చేసారు. ప్రయోగాత్మకంగా కరకంబాడిలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఆమె దాని వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం అధికారి షణ్ముగ రామ్, ఎంపీడీవో ప్రభురావు, డిఆర్పి కిషోర్, సర్పంచ్ ఈశ్వరమ్మ, కార్యదర్శి రమేష్, టిడిపి నాయకులు బుజ్జి నాయుడు, తారకరామ నగర్ ఇన్చార్జి మునిరాజా, బాలాజీ, వాసు, జై చంద్ర, పంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు సమస్యలపై కలెక్టర్, జేసీ, ఎస్పీ, సీఎండీలను కలిసిన ఎమ్మెల్యే

### అధికారులకు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్18:** సత్యవేడు నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయిం ట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు, విద్యుత్ శాఖ సీఎండీ సంతోష రావులను కలిశారు. ఉదయం జిల్లా కేంద్ర మైన తిరుపతి లోని కలెక్టర్, ఎస్పీ, విద్యుత్ శాఖ కార్యాలయాలకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని సమస్యలపై వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సత్యవేడు నియోజకవర్గంలో పేదలకు ఇంటిపట్టాలు,స్మశాన సమస్యలు, ఇతర భూ సమస్యలు పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,జేసీ శుభం బన్సల్‌లకు వినతి పత్రాన్ని అందించామన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతకు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజును కోరు తూ వినతి పత్రం సమర్పించారు. పిచ్చాటూరు మండలం ముడియూరులో ప్రభుత్వం మంజూ రుచేసిన విద్యుత్ సబ్ స్టేషన్‌కు త్వరగా టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. తన సమస్యలపై జిల్లా కలెక్టర్, జేసీ,ఎస్పీ, విద్యుత్ శాఖ సీఎండీలు సానుకూలంగా స్పందించినట్లు, త్వరలో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

### వినాయక చవితి ఉత్సవాలుకి రోడ్డుపై

## బలవంతపు వసూలు చేయరాదు.



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్18:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం పలు గ్రామాల రోడ్లమీద రాబోయే వినాయక చవితి సందర్భంగా బలవంత వసూలుకు పాల్పడిన, వినాయక చవితి మండపాలుకు, అనుమతులు లేకపోయి నా కఠిన చర్యలు తప్పవని వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున స్పష్టం చేశారు. తాళ్లు కట్టి రోడ్లు మీద బలవంతంగా వసూలు చేయ డం, చట్టరీత్యా నేరమని అలాంటి వారిని శిక్షిస్తామని వరదయ పాల్యం ఎస్సై తెలిపారు.

### ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని

## తిరుమల పాదయాత్ర



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 18:** అన్నమయ్య జిల్లా పీలేరు అక్రమ కేసులో అరెస్టయిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని ఆకాంక్షిస్తూ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నుంచి తిరుమలకు పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఏమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి హరీశ్ రెడ్డి యువజన విభాగం రీజ నల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చక్రధర్ జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి ఎంపీపీ సతీష్ రెడ్డి జిల్లాయువతఅధ్యక్షులు శివ ప్రసాద్ ఉపాధ్యక్షులు ద్వారక, భువనేశ్వర్ రెడ్డి, లోకనాథ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి మహిత ఆనంద్, హరిత పెద్దోడు ,ఉదయ్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్

### కార్యవర్గ సభ్యులు ఎన్నిక



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 18:** లయన్స్ క్లబ్ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో లైనస్టిక్ ఇయర్ 2025-2026 గాను ప్రెసి డెంట్ సుదర్శన్, కార్యదర్శి శివ తేవర్, కోశాధికారి లెనిన్ బాబు,1 వ వైస్ ప్రెసిడెంట్ సెల్వం,2వ వైస్ ప్రెసిడెంట్ శిరీష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిని డిస్ట్రిక్ట్ గవర్నర్ అశ్వత్ నారాయణ ఆమోదించినట్లు తెలిపారు.

## నూతన గోకులం షెడ్డు నిర్మాణ భూమి పూజకార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 18:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పై చెక్కునత్తం హరిజనవాడ గ్రామంలో నారాయణ రైతు కి నూతన గోకులం షెడ్డు నిర్మాణం కి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చెక్కు నత్తం మణి, టిడిపి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తోతాపురి మామిడి రైతులకు సబ్సిడీ పారదర్శకంగా అందించాలి: కలెక్టర్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 18:** తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 సబ్సిడీ అందేలా పారదర్శక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మండల వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలకు చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి కూడా పాల్గొ న్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 18:**



భారతప్రభుత్వం సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ సామాజిక అధికారిత శిబిరం భారతప్రభుత్వ ఎడిఐ పీ పథకం,రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు సహాయాలు, సహాయక సుమారు 75 లక్షలురూపాయలు గల పరికరాలపంపిణీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చేతులమీదుగా పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వెల్ఫేర్ ఎ.డీ.వినోద్, గోవిందరాజులు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాజకుమార్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము మైనార్టీ అధ్యక్షుడు జాకీర్,కడ నెంబర్ సతీష్, సుగుణమ్మ, సత్యేంద్ర శేఖర్, ఆర్ముగం, మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## బీసీఎన్ విద్యాసంస్థల అధినేతకు ఘన సన్మానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్18:** డీసీఎం విద్యాసంస్థల అధినేత బీసీ నాగ రాజుకు బోధనబోధన సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల,డిగ్రీ కళాశాల తదితరవిద్యాసంస్థలు నెలకొల్పి 25 సంవత్సరాలు విద్యాబోధన చేస్తున్న సందర్భంగా చైర్మన్‌ను ఘనంగా సన్మానించిజ్ఞాపకం అందజేశారు. విద్యారంగంలో ఆయన లేనిసేవలకు ప్యారిస్‌లోని జేమ్స్ విశ్వవిద్యాలయం గౌరవడాక్ట రేట్ను ప్రధానం చేసినందుకు అధ్యాపకు లు సంతోషంవ్యక్తం చేశారు. కుప్పం ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబుమాట్లాడుతూ తమకళాశాల చైర్మన్ నాగరాజ్ ఒక అత్యుత్తమ విద్యావేత్త అని కొనియాడారు. వైస్ చైర్మన్ సునీల్ రాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ఒకప్పుడు అసాధ్యమైన కలగా ఉన్న కాలంలో అర్హులైన విద్యార్థులకు ఇంజ నీరింగ్ విద్యను అందించి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఓపెన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్18:** ఈనెల 17న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం పరిధిలోనిఅ మరావతి కాలనీలో పర్యటించి నప్పుడు ప్రజలుపలు సమస్యలను ప్రస్తావించిన విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు వివరణ ఇచ్చారు. ప్రజలుఅడిగిన అన్ని అంశాలపట్ల సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపా రు.కాలనీవాసుల సమస్యలనుపరిష్కరిం చడంకోసం సోమవారం ఉదయం10గంట లనుండి 5 గంటల వరకు కమిషనర్‌తో పాటు పురపాలక సంఘం సిబ్బంది. కాలనీలో నెల కొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఇంటికి వాటర్ ట్యాక్స్ ఇంటి పన్ను సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించారు.కాలనీ పరిధిలోని రెండు రహదారులను జెసిబి సాయంతో శుభ్రపరిచి మౌనికవసతుల కల్పనకుకృషి చేస్తామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఆదేశాలమేరకు అమరావతి కాలనీకి ప్రవేశితులు కల్పించేందుకు అవసరమైనచర్యలు తీసుకుం టామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలకు వివరించారు.

### వైభవంగా శ్రీకోదండరామస్వామి దేవాలయం

## రాజగోపురానికి కళాకర్షణపూజా

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు18:**



కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలంలోని రాళ్లబూదుగూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీకోదండ రామస్వామి వారి ఆలయము ను నూతనంగా నిర్మించడం కొరకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు 7 కోట్ల 85 లక్షలునిధులు మంజూరు చేసి నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం తొమ్మిదిగంటలకు మూల విరాట్ మూర్తులకు, రాజగోపురానికి కళాకర్షణ పూజా కార్యక్రమం నిర్వహించి న అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్ళబుదుగురులో చారిత్రాత్మక శ్రీకోదండరామస్వామి దేవాలయాన్ని నూతనంగా నిర్మిస్తున్నందుకు ముఖ్యమంత్రికి చుట్టుప క్కల పరిసర గ్రామాల ప్రజల తరఫున నుండి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రశాంత్ కుప్పం రెస్కో చైర్మన్ ప్రతాప్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వ నాథ్, రాజకుమార్ కడ అడ్వైసింగ్ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ సింగిల్ విండో చైర్మన్ గోపాల్ క్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు,రాజేంద్ర యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీరెస్కో డైరెక్టర్ బసవరాజు నందిగం ఉదయ్ కుమార్ చంద్ర జెనీ అనసూయమ్మ శ్యామల స్థానిక నేతలు బియ్యం కుమార్ సిఎన్ చెంగారెడ్డి, జయరాజు ఎం.ఆర్.నారాయణ జి శ్రీనివాసులు బిఎస ఎన్ఎల్ మురళి,బియ్యం సురేష్ అశోక్ ఆలయఅర్చకులు, పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామ స్తులు భక్తాదులు పాల్గొన్నారు.


Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143